# సాహితీ ముచ్చట్లు

~ కినిగె పత్రిక



**సమీక్ష:** సాహితీ ముచ్చట్లు

**రచన:** కినిగె

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: జనవరి201 4

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=1104

©Author.
**What can you do with this document?**
Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use
**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

## పరశురామప్రీత్యర్థం

మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి తన "ఆంధ్ర రచయితలు"లో వేలూరి శివరామశాస్త్రి పేరు ఎత్తుకుని పేరా కాకముందే ఇలా అంటారు :"శాస్త్రి గారి జననము 1892లో .1926 సంవత్సరము శాస్త్రి గారి జీవితలో నొక పెద్ద మార్పు తెచ్చినదిముప్పది నాల్గేండ్ల వయస్సు దాటిన . .తరువాత నున్న శివరామశాస్త్రి గారు వేఱు"

ఏమైంది 34 ఏళ్ల వయస్సులో శివరామశాస్త్రి గారికి? ఈ ముడి వేసేసి, అప్పుడు ఆయన జీవిత కథ చెప్పడం మొదలుపెడతారుసంస్కృతంతో .వేలూరి చిన్న వయసులోనే పెద్ద పండితుడు . పాటూ ఇంగ్లీషు, ఫ్రెంచి, బెంగాలీ భాషల్లో కూడా దిట్టదానికి తోడు చెళ్లపిళ్ల వేంకట . పద్య రచనా .శాస్త్రి గారి దగ్గర శిష్యరికం, శతావధానాలతో పాటూ, తమ గురువులైన తిరుపతి వేంకట కవుల తరుపున పండిత యుద్ధాల్లో పాల్గొనేవారు ."నినున్ గెల్వగ వచ్చినా నిదె సభం జేయింతువో? వత్తువో?" అని తొడలు చరిచే నూనూగు



మీసాల పౌరుషంగురువుల గొడుగు దాటి బయటకు వచ్చి సంసారంలో పడ్డాకా చాలా నిష్ఠగా . పురాణ గ్రంథాల అనువాదం .సాహిత్య సేవలో నిమగ్నుడయ్యారు, ఫ్రెంచు సాహిత్యం ప్రేరణతో వచన వాంఙ్మయ రచన, షేక్ స్పియర్ ప్రేరణతో నాటక రచన, 'ధ్వన్యాలోకం' తెనిగింపు, అన్నింటికన్నా ముఖ్యంగా ఏడాశ్వాసాల ప్రబంధం "మణిమేఖల" రచన... ఇలా కాలాన్ని గడిపారు ."మణిమేఖల" విన్న వాళ్లందరూ దాని సొగసు గురించి ఇంకో పదిమందితో చెప్పేవారట . ఈ గ్రంథాలన్నీ పెట్టెన పెట్టుకుని తోటి కవి స్మృతి సభకు వెళ్తే .అప్పుడు తగిలింది మొదటి దెబ్బ అయినా .దొంగలు ఆ పెట్టె కొట్టేశారు నిస్పృహను దాటుకుని ఎలాగో పుంజుకున్నారుతరువాత . వంగ వాఙ్మయం ప్రభావంలో పడి వంద పైగా కథలు, ఆరు నాటకాలు రాశారుఇంకా ఎన్నో . భాష్యాలు, అనువాదాలు, వేదాంతంపై చిన్న చిన్న పుస్తకాలు కూడా రాశారుఒక రోజు ఉన్నట్టుండి .

ఇంత సాహిత్యాన్నీ అగ్నిదేవుడు నాలి .ఇల్లు తగలబడిందికల్తో పూరాగా జుర్రుకుని ఋజువు లేకుండా తుడిచిపెట్టేశాడు ఇదీ .1926 వ సంవత్సరములో 34 యేళ్ల వయసులో వేలూరి గారి జీవితంలో వచ్చిన పెద్ద మార్పుకానీ విద్యా .విద్యను దోచుకోవటం అసాధ్యం అంటారు నిజమే . కళాకారుణ్ణి సృజన వైపు నెట్టే ఎన్నో .ఫలాల్ని దోచుకోవచ్చుఉత్ప్రేరకాల్లో, ఆ కళ అనశ్వరంగా కాలానికి ఎదురు నిలిచి ఒక పేరుగా తననూ నిలబెడుతుందన్న ఆశ కూడా ఒకటిపైకి ఒప్పుకున్నా . ఒప్పుకోకపోయినా, చెప్పుకున్నా చెప్పుకోకపోయినానుమరి అలాంటిది ఒక్క రోజులో మొత్తం . మనం మెయిల్లోనో) .సృజనంతా ఆనవాళ్లు లేకుండా తుడుచిపెట్టుకుపోతే, ఆన్లైన్లోనో దాచుకునే పీడీఎఫ్ వెర్షన్లు మాత్రం నిజంగా అంత శాశ్వతమా?) వేలూరి వారికి ఇది ఎంత పెద్ద దెబ్బో ఆయన తర్వాత రాసిన పద్యాల్లోని వేదన చెబుతుంది:

ఉకాల్చితి విల్లు సర్వమును గాల్చితి పాత్రములూచుముట్టుగా .  
గాల్చితి వెల్లయున్ ధనము కాల్చితి వెల్లయు ధాన్యరాసులన్  
గాల్చితి వున్న వెల్లయును గాల్చిన గాల్చితికాక గ్రంతముల్  
గాల్చిన నీకు నోజ్వలనకడ్డది నిండెనొ !? కాలు నిండెనొ?

ఈ సంఘటనతో ఆయన ఉత్సాహం ఉసూరుమందటసూరవరం అనే ఊళ్ళో తోట కొని . కానీ .తర్వాత కూడా ఏవో రాశారు .అక్కడో కుటీరం కట్టుకుని చాలా ఏళ్లు ఒంటరిగా గడిపారట మరి ఆ“మణిమేఖల”! ఇంకా ఎన్నో రచనలుఅవన్నీ ఉంటే ఇప్పుడు విశ్వనాథ పుస్తకాలున్న ! అయినా అది అంత తేడా .అరల్లోనే దీటుగా ఈయన పుస్తకాలు కూడా బారులు తీరి ఉండేవేమో కలగజేస్తుందా? వాళ్లంటూ పోయాకా, మనం భుజాలకెక్కించుకుంటే విశ్వనాథకేం ఒరిగిందీ, వదిలేస్తే వేలూరికి ఏం పోయిందీ అని కూడా అనిపిస్తుందిమన .ఈ ఉదంతం మనకేదో చెప్పాలి . కీర్తి కాపీనాల గురించీ, వాటి పెళుసు పునాదుల గురించీనుఅవన్నీ ఒప్పుకున్నా కూడా .... ఆ కవి మనసులో పుట్టిన ప్రపంచం, అతణ్ణి కొన్నాళ్లు ఊగించి అందులోనే మంత్రముగ్ధుడై బతికేట్టు చేసిన ప్రపంచం, ఇప్పుడు ఎవరికీ ఎప్పటికీ అబేధ్యంగా మారిపోవటం, మూసుకుపోవటం... ఆయనకు కాకపోయినా, మనకే ఏదో లోటు.

# ఆనందగజపతిన్యాయం



MAHARAJAH ANAND GAJAPATHI RAJ II

విజయనగరం ఆనంద గజపతి మహారాజు ప్రధాన పాత్ర వహించిన ఎన్నో పిట్ట కథల్లో ఇదొకటి .'ప్రిన్స్ ఛార్మింగ్ డార్లింగ్' అనే చిరు వ్యాసంలో తనికెళ్ళ భరణి రాశారుఒకసారి రాజావారి . అంతరంగిక కార్యదర్శి చాగంటి జోగారావు, రాజా వారూ కలిసి సాయంత్రం పూట వ్యాహ్యాళికి బయల్దేరారు:

"జోగారావు గారూ మీ అబ్బాయేం చేస్తున్నాడయ్యా?"

"------"

"జోగారావు గారూ మిమ్మల్నే"

కళ్లనిండా నీళ్లు కుక్కుకున్నాడు జోగారావు గారు.

"అదేమిటండీ, ఏమయింది?"

"వాడు పుట్టుగుడ్డి బాబూఏమీ చేయలేని అసమర్థుడు ."

రాజావారు కడుపులో చెయ్యెట్టి దేవినట్టయింది.చాలా నొచ్చుకున్నారు .

"ఓ పన్జేస్తేమీ వాడికి సంగీతమేమన్నా నేర్పిస్తే !"

"నేర్పిస్తే ఏదో కాలక్షేపంగా ఉండొచ్చు...," నసిగారు జోగారావు గారు.

"కాలక్షేపం కాదండీఅపారమైన కీర్తీనూ ..జీవనభృతి ....."

"సరే వెంటనే... ఫలానా చోట సంగీత కళాశాల నిర్మిద్దాం"

"మా ఒక్క కురాడి కోసం – కళాశాలా..."

"ఏమోనండీ ఏది ఎలా జరగాలో అలాగే జరుగుతుందీఈ విజయనగరం సంగీత . కళాశాలకి మీ వాడి వల్ల బీజం పడాలని రాసుందీ... జరిగింది!"

వదంతిగా బతక గలగటం. . .

"ఇక్కడే ఒక స్త్రీతో వుండేవాడు — అతని వద్దకి వచ్చే వాళ్ళే తక్కువఅతనెల్లప్పుడూ . నల్లమందు తినేవాడు— అతనిది చాలా నికృష్టమైన జీవితం — నా పక్కవాడే ఐనా నేనతడిని తప్పించుకు తిరిగేవాణ్ణి." దాదాపు పద్దెదు సంవత్సరాలు ఊరూరూ తిరిగి, మనిషి మనిషినీ కలుసుకొని శరత్ జీవిత చరిత్ర రాసిన హిందీ రచయిత శ్రీ విష్ణు ప్రభాకర్ కి ఎదురైన ఒక జవాబు ఇది.



శరత్ అంటే చాలామందికి కాస్త మేధో పటాటోపం సమకూరగానే సిగ్గు పడి దాచుకునే వానరబుల్ ప్రేమకథమన తెలుగు . వాళ్లకి శరత్ ముఖం తెలుసు, అతని కాల్పనిక ప్రపంచాలూ తెలుసు . కానీ అతని జీవితం గురించి తెలిసింది చాలా తక్కువదిగంబర కవి . జ్వాలాముఖి"శరత్ జీవన దర్శనమే ఒక జాతీయ నవల" అని రాసిన వ్యాసంలో శరత్ జీవితం గురించి కొన్ని తెలియని విషయాలు చెప్పారు . తన జీవితం గురించి తెలియటం శరత్ కు అంత ఇష్టం లేదనికూడా ఈ వ్యాసంలో తెలుస్తుంది.

"కొన్నాళ్ళ తర్వాత మీరూ వుండరునా వ్యక్తిగత జీవితాన్ని .నేనూ వుండను . ఆనాడు నా రచనల్ని మాత్రమే తీసుకొని .తెలుసుకోవాలనే అభీష్టాన్ని ఎవరూ వ్యక్తం చేయరు కాని .చర్చిస్తారు, నా జీవితాన్ని తీసుకొని ఎవరూ చర్చించరు."

నిజమే, ఎవరూ శరత్ విషయంలో ఎవరూ అతని రచనలు చదివి అతని జీవితాన్ని గురించి తెలుసుకోవాలీ అనుకోరుకానీ చాలా ఇష్టంగా దగ్గరగా చదివిన వారికి మాత్రం ., ఆ పద్ధతైన ప్రపంచాల వెనుక పూర్తిగా ముసుగు తీయటానికి వెరుస్తున్న పరమ అరాచక హేలా ప్రపంచాల సందడి వుందని కొంతైనా అనుమానం కలుగుతుంది.

అరాచకం అవధులు ఏ కాలానికైనా మార్పులేకుండా నికరంగానే ఉంటాయిదాని . ఈ .అక్కడిదాకా వెళ్లి కొట్టుకున్నాక ఇక అంతకన్నా లోతుకు జారలేరు .అట్టడుగు తలం గట్టిది :వ్యాసం చదివితే శరత్ ఆ అట్టడుగుని అందుకున్నాడనే అనిపిస్తుంది

"శరత్ తాగేవాడు – తాగేసిన ఖాళీ సీసాల్ని వచ్చి పోయేవారి దృష్టిలో పడేట్లు బహిరంగంగా, అందరి చూపుల్నాకర్షించేట్లుగా ఒక అలంకారంలా ప్రదర్శించేవాడు – అలానే నల్లమందు తినే విషయంలో కూడా ఎలాంటి దాపరికం ఉండేది కాదు – ఆయనలో ఎక్కడా సహజంగా రచయితల్లో కనిపించే 'ఆదర్శశూరత్వం' కాని, హిపోక్రసీ కాని, కీర్తికండూతికాని, అహంభావుకత కాని ఏ మాత్రం కనిపించేది కాదు ఆయన్ని చూడగానే .'సభ్యలోకం' ఛెళ్లున చెంప దెబ్బ తిన్నట్టుగా దిమ్మ తిరిగిపోయేది – ఆయన ప్రవర్తనలో ఎక్కడా దురుసుతనం కూడా వుండేది కాదు – సభ్యలోకానికి సవాలుగా నిలుచున్న శరత్ పెద్దలనబడేవారికి శేషప్రశ్నగానే కలతపెట్టాడు."

కానీ మరి శరత్ ప్రపంచాలు ఈ అట్టడుగు దాకా వెళ్లే ధైర్యం చేసినట్టు కనిపించవు ఒక్క) . 'దేవదాసు'లో తప్పశరత్ తాను వెళ్లిన లోతుల్లోకి తన సాహిత్యాన్ని పట్టుకెళ్లే ధైర్యం (. శరత్ కన్నా .చేయలేకపోయాడేమో, మన చలానికే ఆ ధైర్యం ఎక్కువ అనిపిస్తుందిఒక సారి . రవీంద్రనాథ్ ఠాగూర్"నీవు 'స్వీయ చరిత్ర' ఎందుకు రాయవూ?" అని శరత్ ప్రశ్నిస్తే – "గురుదేవాఇంత గొప్పవాణ్ణవుతానని తెలిసివుంటే !, నేను మరో రకంగా బతికి వుండేవాణ్ణి" అని శరత్ సమాధానమిచ్చాడటఇదే శరత్తుకూ ., చలానికీ ఉన్న తేడా.చలంలో ఈ ద్వంద్వాలు లేవు .

జ్వాలాముఖి వ్యాసంలో నచ్చిన ఒక వాక్యం :"ఆయా స్త్రీలతో వుండే సంబంధాల్ని బట్టి శరత్ ఒక వదంతిగానే బతికినంతకాలం మిగిలిపోయాడు".

## లాఘవం – ఉద్వేగం



ఈ మధ్య ఎక్కడో చదివిన వాక్యం "ఉలిని లాఘవంగా తిప్పటం వల్ల పుట్టే శిల్పం ఒకలా ఉంటే, ఉలిని ఉద్వేగంతో ఊగిపోనీయటం వల్ల పుట్టే శిల్పం మరోలా ఉంటుంది." ఇందులోని సూచనని రచనకూ అన్వయించుకోవచ్చనిపించిందిరచనల్నీ అలా రెండు . కలాన్ని మెళకువగా :రకాలుగా విడదీయవచ్చనిపించింది కలం .నడిపించి రాసిన రచన ఒకలా ఉంటుంది నిభాయించలేని ఉద్వేగంతో కాగితాన్ని చింపుకుంటూ రాసే

ఈ మధ్య ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి రాసిన వ్యాసం .రచన ఒకలా ఉంటుంది"గురజాడ వాల్మీకి"లో ఇదే భావం మరోలా వివరింపబడింది:ఆయన మాటలివి .

Electric shock వంటి అనుభవాఘట్టనం ఏ సహృదయుని కొట్టి వివశుని చేస్తుందో అతని హృదయమును చీల్చుకొని కవిత్వం ఎగసిపడుతుందిదానికి తగిన భాషా సహకారం . ఆ కావ్యమ .దొరికితే అదే స్వాదయోగ్యమయిన కావ్యం అవుతుందిలోని ప్రతి మాట పఠితను పట్టుకొని అంతరింద్రియాలలో మారుమ్రోగుతుంది.

తలలో కల్పించుకొనిన ఆవేశమునూ కవిత్వములాగే కనపడుతుందిఅదీ స్వాదుగానే . .ఇందులో కవి దిద్దుతుంటాడు .కాని తాత్కాలికంగా మెరసి పోతుంది .అనుభవములోకి వస్తుంది పాలలో వెన్ .మొదటిదానిలో కవిని పట్టుకోలేమునవలె అంతటా నిండిపోయి అగోచరుడవుతాడు.

సంస్కృత వాంఙ్మయంలో మొదటి కక్ష్యకు చెందిన వారు వాల్మీకి, భవభూతి, జయదేవుడు మొదలయిన వారురెండవ కక్ష్యలోని వారు కాళిదాసు ., మాఘుడు, శ్రీహర్షుడు మొదలయినవారు . పూర్వాంధ్ర వాఙ్మయంలో పోతన్న, త్యాగయ్య ప్రభృతులు ప్రథమ కక్ష్యకు, తిక్కన్న, సూరన్న, శ్రీనాథుడు మొదలగు వారు రెండవ కక్ష్యకు చెందుతారు.

ఒక కొంటె కిరణం, నలిగిన కాయితం ఉండ.



"సీన్ తీసే ముందు రోజు అసిస్టెంట్ డైరెక్టరు – స్క్రిప్టు చూసి కావలసిన స్పెషల్ ప్రాపర్టీస్ అంటే మంచం), టూత్ బ్రష్, దువ్వెన మరచెంబు – ఇలాంటివిలిస్టు వేసుక (ని ప్రొడక్షన్ మేనేజరుకి చెప్పి మర్నాడు సెట్ లో ఉండేట్లు చూస్తాడు ఆ లిస్టులో చూస్తే .'ఒక కొంటె కిరణం, నలిగిన కాయితం ఉండ' అని ఉన్నాయి స్క్రిప్టులో చూస్తే . 'పడుకున్న అబ్బాయిని కిటికీ లోంచి ఒక కొంటె కిరణం వచ్చి పొడిచిందిఅతను అటు తిరిగి . దుప్పటీ మొహం మీదికి లాక్కున్నాడు' అని వుంది ఇంకో సీనులో .'అతని మొహం నలిగిన కాయితంలా వుంది' అని వుందిగ్రాఫిక్స్ అందుబాటులో వున్న ఈ రోజుల్లో రమణ గారి భావం . తప్పక తీసుకురావచ్చు– కానీ ఆ రోజుల్లో మా అసిస్టెంటు కాగితం వుండలోంచి మొహం ఎలా తయారు చేదాం అనుకున్నాడో ఇప్పటికీ అర్థం కాదు." –బాపు 'మా సినిమాలు' వ్యాసం నుంచి.

*(Image Courtesy: Wikipedia)*

For Latest Telugu Books - Visit now:
Kinige.com